నకిలీ ఫ్రెంకీ!

కంచర్ల రమణ

నైట్ క్లబ్బుల్లోనూ, డిస్కోతెక్స్‌లోనూ మాత్రం అలికిడి, హడావుడివున్న సమయం అది. అంటే, రాత్రి ఒంటిగంట తర్వాత. గోవా అంతా మెత్తని సిల్కు రాత్రి కౌగిలిలో ఆదమరిచి నిద్రపోతూంది.

అది మాపూసా పోయే హైవే. గోవా రాజధానీ నగరం పాంజిమ్‌కు పది మైళ్ళ దూరంలోని అడివిప్రాంతం.

చిక్కని కాటుకలాంటి చీకటి. రోడ్డుకు ఓవైపున కొండ ఆకాశంలోకి నిటారుగా లేస్తే, రెండోవైపు లోయ గాలివేసే ఈలతప్ప అంతటా నిశ్శబ్దం.

రోడ్డుకు వారగా ఓ నల్లని జావామీద, అదే రంగు రెయిన్ కోటు, టోపీ ధరించిన ఓ వ్యక్తి కూర్చున్నాడు.

అతడి చూపులు, పాంజిమ్ నుంచి వచ్చే రోడ్డు దిశగా చీకటిని చీల్చి చూస్తున్నాయి.

అతడి ఓపిక, ఓర్మి అమోఘం. సుమారు గంటనుంచీ, అలాగే అక్కడి చలనరహిత ప్రకృతిలో ఓ భాగం అయిపోయి, ఎందుకో, ఎవరికోసమో ఎదురు చూస్తున్నాడు.

హఠాత్తుగా "ఉష్" మంటూ శబ్దం వివ్పించడం మొదలుపెట్టింది. వర్షంకూడా 'మొదలవుతోందన్న మాట'' అనుకున్నాడు అతను.

గోవాలో వర్షం అక్షరాలా నడిచివస్తుంది. అది గోవా ప్రత్యేకత.

టపటపామంటూ అతడిమీద జల్లు కురవటం మొదలవగానే 'వాతావరణం దుర్భరం అయిపోతోంది' అనుకుని, తన కోటుకాలర్ని, మెడకు దగ్గరగా చేత్తో అదుముకున్నాడు.

ఇంకో రెండు నిముషాలు గడిచేసరికి, ఆకాశం బొక్క పడినట్టుగా కురవడం మొదలుపెట్టింది.

ఆ కుంభవృష్టిలో యింకో పావుగంట గడిచేసరికి, హఠాత్తుగా చీకటి చిట్లి, రెండు కాంతిరేఖలు జిగ్ మంటూ కనిపించాయి. ఆ తర్వాత సన్నగా మోటారు రొద.

తన మోటారుసైకిలు దిగివచ్చాడు ఆ వ్యక్తి. రోడ్డుకు మధ్యగా నిలుచున్నాడు. కాంతిరేఖలకు కారణమైన వస్తువు దగ్గరయింది. అదొక బ్లాక్ మెర్సిడెస్ కారు. దాని నెంబరుప్లేటు జి. డి. టి. 4681 ముందర లైట్లకాంతిలో చక్కగా అవుపిస్తోంది.

అతనికి కావల్సిన కారు అదే!

రోడ్డుకు మధ్యగా నిల్చిన ఆ వ్యక్తి చేతులు పైకీ కిందికీ ఊపుతూ కారును ఆపమన్నట్టుగా సైగ చేసాడు.

కారు ఆగింది అయిష్టంగా.

ఆ కారులో డ్రైవరూ, ఓనరూ సర్వమూ-ఒకేఒక వ్యక్తి వున్నాడు.

"ఏమిటి సంగతి?" అడిగాడు కారులో వ్యక్తి చిరాకుగా, వర్షంజల్లు కొట్టకుండా యెత్తిన గాజు అద్దాన్ని దించి.

"నా మోటరుసైకిలు చెడింది యీ దిక్కుమాలిన సలంలో. లిఫ్టు కావాలి...ప్లీజ్!" అన్నాడు కారు ఆపిన వ్యక్తి కారుకు కుడివైపుగా వచ్చి. అప్పుడు చూసాడు ఆ వ్యక్తిని స్పష్టంగా కారులో వ్యక్తి. అతడు అచ్చం తనలాగే వుండడం చూసి చకితుడయ్యాడు, ఓ క్షణం.

తేరుకుని "ఓకే! యెక్కండి త్వరగా" అన్నాడు కారు వ్యక్తి.

"థేంక్స్!" అని అన్నాడు ఆ వ్యక్తి. కాని, కారు వెనకడోరు తెరుచుకుని లోనికివచ్చి కూచోడానికి ప్రయత్నించలేదు. జేబులోంచి పిస్టలు తీసి, కారువ్యక్తిమీద గురిపెట్టి రెండుసార్లు కాల్చాడు.

"ఆ!" ఆశ్చర్యంతో తెరుచుకున్న నోటిద్వారా కారు వ్యక్తి ప్రాణాలుపోయాయి.

ఆ తరువాత యాంత్రికంగా, పద్ధతిగా తన పనులు కానిచ్చుకున్నాడు ఆ వ్యక్తి.

తన మోటారుసైకిలుతో పాటుగ, కారువ్యక్తిని, లోయలోకి గిరవాటేసాడు.

వెనక్కి వచ్చి, కారుని డ్రైవ్ చెయ్యా నారంభించాడు.

'ఇప్పుడు నేను ఫ్రేంకీ పెరైరాని' అనుకున్నాడు ఆ వ్యక్తి, కారుని మాపుసా వైపు దూకిస్తూ.

2

ఫ్రేంకీ పెరైరా కస్టమ్స్ డిపార్టుమెంటులో ఆఫీసరు. బ్రహ్మచారి. వయస్సు ముప్ఫై రెండు. వాస్కోడగామాలో వుంటాడు. అతనికి బంధువులంటూ ఎవరూ లేరు - ఒక్క మపూసాలోని అతని చిన్నాన్న, అతని యిద్దరు పిల్లలు తప్ప.

ప్రతీ వారాంతానికీ, మధ్యాహ్నం మూడింటికి తన మెర్సిడిస్‌లో వాస్కో నుంచి బయలుదేరుతాడు ఫ్రేంకీ. పాంజిమ్‌లో ఓ డిస్కోతెక్‌లో-పేరు స్క్వేర్ ఇన్-రాత్రి పన్నెండు వరకూ త్రాగి, డాన్సు చేసి కాలం గడుపుతాడు. ఆ తరువాత మాపూసాలో వున్న తన చిన్నాన్న యింటికి బయలుదేరి వస్తాడు. మర్నాడు ఆదివారం అంతా చిన్నాన్న యింట్లో గడిపి, సోమవారం వుదయం ఆరింటికల్లా బయలుదేరి, తిరిగి మూడు గంటల్లో వాస్కో చేరుకుంటాడు.

ఆయిదడుగుల ఆరంగుళాల యెత్తు, నూటముప్ఫై పౌనుల బరువు. సన్నగా, చామనచాయగావున్న ఫ్రేంకీకి స్నేహితులు మహాకొద్దిమంది. వాళ్ళు కూడా ఫ్రేంకీతో బాగా సన్నిహితంగా వుండరు. వారితో పరిచయం, స్నేహం, హాలో అంటే హాలో అంతవరకే.

అందమైన అమ్మాయిలంటే, ఫ్రేంకీకి కోరిక లేకపోలేదుకాని, వాళ్ళు తనని పెళ్ళి వుచ్చులో బిగిచేస్తా

రేమోనని తగనిభయం. అందుకే, తనతో తాత్కాలిక సంబంధం కోరుకున్న వాళ్ళనే, తనలాగే రిజర్వ్‌డ్ గా వుండే అమ్మాయిల్నే చేరువకు రానిస్తాడు. ఆ తరువాత కూడా, కొద్ది కలయికల తర్వాత, వాళ్ళని నేర్పుగా, చల్లగా వదిలించుకుంటాడు.

ఈ వివరాలతో పాటుగా, ఫ్రాంకీ అలవాట్లు, తిరిగే ప్రదేశాలు, ఉండే పరిసరాలు, మాట్లాడే పద్ధతులు వగైరా సవాలక్ష విశేషాలు సేకరించింది, ఫ్రాంకీ స్థానంలో యింకో వ్యక్తిని ప్రవేశపెట్టేముందు, పాకిస్తాన్ ఇంటెలిజెంస్ డిపార్టుమెంటైన ట్రిబుల్ ఆర్. ట్రిబుల్ ఆర్ అంటే, రీసెర్చి, రీచ్ అండ్ రైటాఫ్.

ఫ్రాంకీ రూపంలో, ఫ్రాంకీ కారులో మసూరా వెళుతున్న నకిలీ ఫ్రాంకీ ట్రిబుల్ ఆర్ తనకు ఒంట బట్టించిన ఫ్రాంకీ తత్వాన్ని మననం చేసుకోసాగాడు.

ఫ్రాంకీ చిన్నాన్న పేరు జోనీ. జోనీ పెద్దకొడుక్కి మాంసం సామాసాలంటే మహాయిష్టం. చిన్నకొడుక్కి మిల్క్ చాక్‌లెట్స్ అంటే చాలా ప్రీతి.

తను కూచున్న సీట్లో, రెండు పొట్లాల్లో అవివుండడం చూసి నవ్వుకున్నాడు నకిలీ ఫ్రాంకీ. జోనీకి ఫారిన్ లిక్కర్స్ అంటే మోజు. అవి కూడా వున్నాయి రెండు బాటిల్స్ అతనితో.

3

స్నానం కానిచ్చి, డ్రాయింగ్ రూంలో ఫ్రాంకీ అడుగు పెట్టేసరికి, అక్కడో అమ్మాయి నడుంమీద చేతులు ఆనించుకుని, బోరవిడిచి, చిరునవ్వు నవ్వుతూ నిలుచుంది.

స్థానువయ్యాడు ఫ్రేంకీ.

ఎవరీ అమ్మాయి? ఫ్రేంకీకి యేమవుతుంది? ఈఅమ్మాయి గురించి త్రిబుల్ ఆర్ తనకి బ్రీఫ్ చెయ్యలేదే? ఎలాగ? కంగారుగా వుందతడికి.

“హలో!” అందామె, యింకా పెదాలమీద మాయని చిరునవ్వుతో.

“హలో!” అంటూ బదులిచ్చాడే గాని, ఆమెను ఎలా ట్రీట్ చెయ్యాలో అర్థం కావడంలేదతనికి.

ఇలాంటి పరిస్థితులు ఓ రోజున యెదురవ్వచ్చని ఊహించలేకపోలేదు గాని, యింత తొందరగా ఎదురవుతాయని తాను కలలో గూడా అనుకోలేదు.

అయితే, ఎక్కడ, ఎవరుచేసారు పొరపాటు? నిశితంగా ఆలోచించిన మీదట పొరపాటు త్రిబుల్ ఆర్ దే అని గ్రహించాడు. త్రిబుల్ ఆర్ ఈ అమ్మాయి గురించి భోగట్టా సేకరించి తనకు అందివ్వలేదు.

అయినా, యిప్పుడు వాళ్ళని తిట్టుకుంటూ కూచుంటే పని జరగదు అనుకుని “సిడౌన్! మేక్ యువర్ సెల్ఫ్ కంఫర్టబుల్” అన్నాడు.

“అమ్మయ్య!...నీ రెస్పాన్స్ ఎలాగుంటుందో అని హడలి చచ్చిపోయేను ... గత వారంరోజులుగా...నీ పరిచయం గురించి ప్రయత్నిస్తే యిప్పుడు కుదిరింది” అందా అమ్మాయి, సోఫాలో కూలబడి గట్టిగా నిట్టూర్చి.

అదే అదనుగా “ఒక్క నిముషం...డ్రెస్ చేసుకుని వస్తాను” అని బెడ్ రూంలోకి జారుకున్నాడు ఫ్రేంకీ.

“అమ్మయ్య” అంటూ ఫ్రేంకీ కూడా నిట్టూర్చాడు, తన బెడ్ రూంలోకి వెళ్ళి.

కొత్త పరిచయమున్న మాట! పాత స్నేహం కాబోలు అనుకుని ఆమెతో ఎలా మెలగాలో అనుకుని తెగమధన పడిపోయాడు.

అతడి డ్రెస్సింగ్ పూర్తయింది. డ్రాయింగ్ రూంలోకి తిరిగి వచ్చాడు.

"వెల్!...నీ పేరేమిటి?" అన్నాడు ఆమెకెదురుగా వచ్చి కూచుని.

"క్లారా!" కళ్ళల్లో మెరుపులతో చెప్పిందామె.

"నాకు చాలా యిష్టమైన పేరు" ఓ ఫీలర్ వదిలి చూసాడు ఫ్రేంకీ.

"అంటే, నేను యిష్టం లేనట్టా?" అందామె అలుగు నటిస్తూ.

"నో! నో! ఆ మాటెవరన్నాడు...నువ్వూ యిష్టమే మిల్క్ టాఫీలాగ" ఆమె వైపు కోరిగ్గా చూస్తూ అన్నాడు.

అప్పుడు చూసాడు ఆమె రూపురేఖల్ని నిశితంగా ఆమె సన్నగా వుండడంవల్ల, పొడుగ్గావున్న భావన కలిగిస్తోంది కాని, కదిమట్టంగా సుమారు యెత్తులోవుంది. కోలమొహం, సూదిముక్కు, వెడల్పాగా వున్నా, తీర్చి దిద్దినట్టున్నాయి పెదాలు. పెద్దకళ్ళు ఆమె తెలివి తేటల్ని గాకుండా, ఆమె హృదయపు లోతుల్నికూడా తెలియజేస్తున్నట్టుగా వున్నాయి.

ఒక పరిపూర్ణ స్త్రీరూపం అతడి మనస్సుమీద చెక్కబడింది.

"థేంక్యూ!" అని అనేసి, ఓరగా చూస్తూ "మరి యిన్నాళ్ళూ, నేను వచ్చి పరిచయం చేసుకునేదాకా

పట్టించుకోలేదేం?" అంది క్లారా.

"ఏదీ ఆ అవకాశం యెప్పుడూ కలగలేదే!"

"అబద్ధం!"

"ఒట్టు" సీరియస్‌గా ముహం పెట్టాడు.

"సరే, ఒప్పుకున్నాను ... మరి యిప్పటినుంచైనా నాతో స్నేహంగా ఉంటావా?"

"ఉంటావా? అని అడుగుతున్నావా ... ఉండనని నీవన్నా నేనూరుకోను. నేను మాత్రం ఉంటాను" నవ్వి అన్నాడు.

క్లారా యేదో స్మగ్లింగ్ వాళ్ళ అమ్మాయి అయి వుంటుంది. కస్టమ్స్ వాళ్ళ సానుభూతి సహకారాలు కావాలి కాబట్టి యిలా ఓపెన్‌గా వచ్చి, తనకి ఆఫర్ చేసుకుంటోంది అనుకున్నాడు ఫ్రెంకీ.

తనకు తెలీపోగాని, కస్టమ్స్ వాళ్ళకి యిలాంటివి కొత్తవి కావేమో, ఆడవాళ్ళని ఎరజూపడం, డబ్బులు కట్టలుగా ఆఫర్ చెయ్యడం కస్టమ్స్ వాళ్ళకు నిత్య అనుభవమేమో, అలాంటి ఆకర్షణలంటే, ఫ్రెంకీ అనాసక్తత పెంచుకుని వుంటాడు, కాని తను?

తన లక్ష్యం సాధించుకోవడానికి, వాళ్ళు పనికొస్తే వాళ్ళని వినియోగించుకోవాలి.

"ఓకే! దెన్ ... రేపు అంజునా బీచీకి వెళుతున్నాం... నువ్వూ రాకూడదూ?" అంది క్లారా లేచి.

"వెళుతున్నాం అంటున్నాం.'.ఎవరెవరు?" అడిగాడు ఫ్రెంకీ.

"నేనూ నా ఫ్రెండ్ లైనా" చెప్పింది క్లారా.

"రేపు నాకు ఆఫీసు ఉందే..." అభ్యంతరం వెలిబుచ్చాడు ఫ్రెంకీ.

"ఓ రోజు సెలవు పారేయకూడదూ?" సలహా యిచ్చింది క్లారా.

"అలాగే...వస్తాను" అన్నాడు ఫ్రేంకీ తన చెయ్యి ముందుకు చాపి.

అతడి చెయ్యి అందుకుని షేక్ హాండ్ చేసి "థేంక్స్" చెప్పి వెళ్ళిపోయింది.

ఫ్రేంకీ ఆలోచనల్లో పడ్డాడు.

4

సకిలీ ఫ్రేంకీని ఓ కమర్షియల్ షిప్ లో డెక్ హేండ్ గా చేర్పించి, ఇండియాలో దిగవిడిచేముందు ఓ ఫోను నెంబరు యిచ్చింది ట్రిబుల్ ఆర్. ఆ నెంబర్ని కంఠస్తం చేసాడు ఫ్రేంకీ; తన కివ్వబడిన అనేకానేక వివరాలతో పాటుగ.

"మిస్టర్ జెడ్...నీకు ఏదైనా భోగట్టా కావాలంటే యీ నెంబరు డయల్ చెయ్యి, ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆ వ్యక్తి యెవరూ, యేమిటన్న విషయాలు తెలుసుకోవడానికి ప్రయత్నించకు. ఎక్కడ యేమాత్రం తప్పు దొర్లినా, ఆ వ్యక్తి రక్తం తాగుతుంది భారత్ ప్రభుత్వం" అని చెప్పి ఓ కోడ్ కూడా యిచ్చింది ట్రిబుల్ ఆర్.

ఫ్రేంకీకి క్లారా గురించి తెలుసుకోవాలని అనిపించగానే ట్రిబుల్ ఆర్ తనకు యిచ్చిన సూచనలు గుర్తొచ్చాయి.

ఓ పబ్లిక్ టెలిఫోన్ బూత్ కు వెళ్ళి, నెంబరు డయల్ చేసాడు. అవతల రింగయి ఫోనెత్తగానే, "నేను మాట్లాడుతున్నది టిమ్ తో నేనా?" అన్నాడు.

"నో. మీరు టుమ్ తో మాట్లాడుతున్నారు" అన్న జవాబు వచ్చింది మరుక్షణంలో.

టిమ్-టుమ్ అన్నది కోడ్ వర్డ్స్.

"టుమ్! నాకు కాస్త భోగట్టా కావాలి"

"చెప్పండి...ఎట్ యువర్ సర్వీస్"

"క్లారా యెవరు?"

"యే క్లారా?"

"క్లారా ఫెర్నాండీస్."

రెండు క్షణాలు అవతల నిశ్శబ్దం. మళ్ళా ఫ్రాంకీ అన్నాడు.

"నాకు వెంటనే చెప్పక్కర్లేదు...కావలిస్తే టైం తీసుకో."

"ఇట్సాల్ రైట్!...అవుసరం లేదు...షి యీజ్ ఎ లవ్లీ బిచ్...ఎంజాయ్ హెర్!"

"యూ మీన్ ఫుల్లీ క్లీన్?"

"క్లీన్ యాజ్ ఎ టీ స్పూన్" జవాబు వచ్చింది అవతలినుండి.

5

మర్నాడు ఉదయం ఎనిమిది గంటలు కావస్తుండగా, క్లారా వచ్చింది, స్నేహితురాలు టైనాని వెంటబెట్టుకుని.

"మీట్ మై బూసమ్ ఫ్రెండ్ టైనా" అంటూ ఎంతో హుషారుగా టైనాను పరిచయం చేసింది క్లారా. ఫ్రాంకీ రెండు క్షణాలు ఖర్చుచేసాడు, చూపులతో టైనాని అంచనా వేస్తూ.

క్లారా నాజూగ్గా, హుందాగా ఉంటే, టైనా మొరటుగా, దృఢంగా, టీవిగా గుండ్రని అంగాలతో నిండుగా ఉంది, పైగా వాచాలత్వం.

ఆమెకు కొత్తా పాతా అన్నది లేదు. ఫ్రాంకీ పరిచయం అయిన మరుక్షణం నుంచీ బూతు జోక్స్ వెయ్యడం ఆరంభించింది.

“మీకు అంకెలు రావని పందెం” అంది లైనా.

“ఎలా?” అన్నాడు ఫ్రేంకీ నివ్వెరపోతూ.

“నిరూపిస్తాను. పందెం యెంత?”

“మీరు కోరినంత”

“69 అంటే యేమిటి?

ఒక్క క్షణం ఫ్రేంకీ మెదడు చీకటయిపోయినట్టయింది. కాని వెంటనే క్లియరైంది. 69 ఒక చిత్రమైన రతిబంధం.

“హా! వాటే డర్టీ మైండ్ యూ హేవ్?” అన్నాడు విరగబడి నవ్వేసి.

“ఫరవాలేదు...మీకు అంకెలు వచ్చు” అంది తానూ నవ్వుతూ.

“ఛ! ఛ! యేమిటా మాటలు మగాళ్ళతో బండగా” గదమాయించింది క్లారా, మధ్యలో కల్పించుకుని.

“అంటే నీలాంటి ఆడవాళ్ళతో బండగా ఉండొచ్చన్నమాట” అని అనేసి చటుక్కున క్లారా మొహం రెండు చేతుల్లోకి తీసుకుని, ఆమె పెదాల్ని గట్టిగా కొరికి ముద్దాడింది.

ఈ లెస్బియన్ ప్రవర్తన చూసి ఫ్రేంకీ నివ్వెరపోయాడు.

ఫ్రేంకీ కారులో మొదట ముగ్గురూ కలాంగూట్ బీచీ చేరుకునేసరికి మధ్యాహ్నం పదకొండున్నరయింది.

గోవా ప్రత్యేకాకర్షణ కలాంగూట్ బీచ్. సుమారు రెండు మూడు ఫర్లాంగులవరకూ కావాల్సిన లోతు కలిగి శక్తివంతమైన అంతర్ప్రవాహాలు లేకుండా ఉండి, యాత్రగాళ్ళకు బంగారు స్వప్నం అని ప్రపంచం అంతటా పేరు.

అందుకే, ఇండియాలో ఏ బీచిలోనూ కన్పించనంత మంది, విదేశీ యాత్రీకులు యీ బీచిలో అవుపిస్తారు.

బీచిలో ఎక్కడ నిలబడి యెటు చూసినా, కనుచూపు మేర వరకూ తిన్నని గీతలా అవుపిస్తుంది. సంవత్సరంలో యే సీజనులో వెళ్ళినా—యీ బీచి నిండుగా పిక్నికర్స్‌తో కళకళలాడుతూ ఉంటుంది.

తీరం పొడవునా నీడకోసం, ప్రైవసీకోసం, మడకర్ర చెట్ల తోటలున్నాయి.

మిట్టమధ్యాహ్నం. ఆ తోటల్లో కూచుని, ముదురు నీలంగా మారి మెరిసే సముద్రాన్ని చూస్తూ గడపడం ఓ అపూర్వ అనుభవం.

అలాగే, లోకం లక్ష్యం లేకుండా, ఒంటిమీద ఒక్క నూలుపోగు మిగల్చకుండా కాసేపు నీళ్ళల్లో యీతకొట్టి వస్తూ, మరి కాసేపు ఎండలో ఒంటిని ఆరబెట్టుకుంటూ కాలం గడిపే స్వదేశీ విదేశీ యువతులని గమనించడం ఒక వింత.

కలాంగూట్ బీచికి ఎగువ చివరిభాగం 'భాగా బీచ్' తీరం వెంట దిలాసాగా నడుచుకుంటూ భాగా బీచ్ చేరుకోవచ్చు.

భాగా బీచ్ తరువాతిదే అంజునా బీచ్. అయితే, తీరం వెంట చేరుకోవడం కుదరదు. కాలాంగూట్, భాగా బీచ్‌ల్ని, అంజునా బీచ్ నుంచి వేరుచేస్తూ, చిన్న యేరు ఉంది. ఏటి కివతల యించుమించు సముద్రాన్ని చొచ్చుకుని వుండి, నిటారుగా లేచిన చిన్న మిట్ట ఉంది.

అయితే, అంజునా బీచ్ ఎప్పుడూ నిర్మానుష్యంగానే ఉంటుంది.

"యేమన్నా తినిపోదామా?" అంది క్లారా కలాం గూట్ బీచ్‌కి రాగానే.

"మనతోపాటుగా యిన్ని తెచ్చుకున్నాం. పైగా నువ్వూ, ఫ్రేంకీ ఉన్నారు, ఎవరికి ఎలాంటి ఆకలయినా తీర్చడానికి" అంది జైనా.

ప్రతీసారీ పచ్చి పచ్చిగా మాట్లాడే జైనా మాట, ఫ్రేంకీని జుగుప్సతో నింపుతోందిగాని యీసారి, అతడి కోరికని రెచ్చగొట్టింది.

ఫ్రేంకీ కసిగా జైనా పెదాలవైపు, బలిష్ఠమైన ఆమె మెడవైపు, ఆ మీదట స్వెట్టర్‌తో అణగారి వున్న కుచ కండరాలవైపు ఒక్క క్షణం చూసాడు.

"అలా చూడకు. యు ఆర్ నాట్ మై వైఫ్" చటన్న అనేసి మొహం యింకో వైపుకు త్రిప్పుకుంది జైనా.

వేడి పెనంమీద నీళ్ళు దిమ్మరించి నట్టుగా అయిపోయేడు ఫ్రేంకీ.

కారుని తిన్నగా అంజునా బీచ్‌కి పోనిచ్చాడు ఫ్రేంకీ.

అంజునా బీచ్ నిర్మానుష్యంగా ఉండడానికి కారణం అందమైనదీ, అన్ని సౌకర్యాలు కల కాలాంగూట్ దగ్గరలో ఉండడం. కాలాంగూట్ బీచ్‌కే అందరూ వస్తున్నారు కాబట్టి, అంతరూ అక్కడే హోటల్సూ, మోటెల్సూ, రెస్టారెంట్లూ, బార్లూ తెరిచి, అంజునా బీచ్‌ని ఎవరూ పట్టించుకోలేదు.

కారుని తిన్నగా తీసుకెళ్ళి, రెండు మిట్టల మధ్య ఖాళీ స్థలంలో, రోడ్డుకు దూరంగా ఆపాడు ఫ్రేంకీ.

ఐగిన అరగంటలో, ఆరడుగుల పొడవు, మూడడుగుల వెడల్పూ గల ఓ పోలిథిన్ టెంట్ వేసారు, జైనా, క్లారా కలిసి.

టెంట్ కు వెలుపల, సిల్క్ దారాలు కట్టిన సన్నని తుంగతో నేసిన చాపలు పరిచి, వాటిపైన బాటిల్స్, తిను బండారాల బాస్కెట్స్ సర్దారు.

"మళ్ళా టెంట్ దేనికి?" అన్నాడు ఫ్రేంకీ, ఆశ్చర్యం వెలిబుచ్చుతూ.

"అది రాత్రికి—యిద్దరు పెళ్ళాల మొగుడికి" నవ్వి అంది మైనా.

"ఛీ! ఛీ! నీతో బైబిలుగురించి మాట్లాడినా, దాన్ని బూతులోకి దించేస్తావు" అంది క్లారా.

"ఛీ ఛీ అనే యీ మనుషులు రాత్రికి ఎంత నిషగా ఉంటారో చూడనా...అప్పుడు అడగనా?" అంది మైనా తన ఒంటిమీద బట్టల్ని, ఫ్రేంకీ ఎదురుగా ఉన్నాడన్నైనా జంకకుండా విప్పి, తీరుబడిగా, బేదింగ్ డ్రెస్ వేసుకుంటూ.

క్లారా అలా గాకుండా, టెంట్ లోపలికి పోయి బట్టలు మార్చుకుని వచ్చింది. ఫ్రేంకీకూడా, పేంటూ షర్టూ విప్పేసి, కట్ డ్రాయరు, బనీనుతో సిద్ధమయ్యాడు స్నానానికి.

ముగ్గురూ స్నానాలకు దిగారు.

మైనా వేసే బూతు జోక్ లకు అంతులేదు.

వాళ్ళ జోకులు ఓ ప్రక్కనవచ్చి చెవిలో పడుతున్నా ఫ్రేంకీ మెదడులో ఓమూల వేరే ఆలోచనలు సాగుతున్నాయి.

గోవా తీరానికి ఓ జలాంతర్గామి రాగానే, తన పథకం అమలుజరపాలి. అంటే, తను తరుచుగా సముద్రంలోకి వెళ్ళి చూసి రావడానికి ఓ మోటారు బోటు

కావాలి. పగలు కస్టమ్స్‌వాళ్ళు బోటు తను ఉపయోగించ గలడు కాబట్టి, రాత్రిపూటకే తనకు అది అవుసరం.

అయితే, బోటునెలా సంపాయించడం?

సాయంత్రమైంది. సూర్యుడు ఎర్రగా, మరింత ఎర్రగా, పెద్దగా, ప్లాస్టిక్ బంతిలా మారిపోయి, సముద్రంలోకి మునిగిపోయాడు. అతడు వెళ్ళిపోయిన అరగంటవరకూ పశ్చిమాన్ని అరుణిమ నిలిచింది. ఆ తరువాత, తెరలు తెరలుగా దిగిన చీకటి, క్రమంగా దట్టమై, నల్లని పాషాణంలా అవుపించసాగింది.

కొవ్వొత్తులు వెలిగించి, ఆరిపోకుండా చిమ్నీలు పెట్టి టెంట్‌లో పెట్టారు బయట హరికెను లాంతరు కాంతి ఉపయోగపడుతోంది.

రాత్రి మూడు రౌండుల విస్కీ తరువాత, మసాలా మటన్ ఛాప్స్ భోజనం తరువాత, అసలు విషయం చల్లగా బయటపెట్టింది క్లారా.

టైనా పైకి బడబడలాడడమే గాని, క్లారా నాయకురాలు వాళ్ళ టీమ్‌కి అని తెలిసి ఆశ్చర్యపోయేడు ఫ్రేంకీ.

"ఇప్పుడు వ్యాపార విషయాలు చర్చిద్దాం" అంటూ ఆరంభించింది క్లారా. ఫ్రేంకీ నిశ్శబ్దంగా, శ్రద్ధగా వినసాగాడు. టైనా అమితాశ్చర్యంగా ఒక్క కామెంట్ చెయ్యలేదు, క్లారా చెప్పడం ముగిసేవరకూ.

"బ్లూ ఫిల్మ్స్ ప్రొడ్యూస్ చెయ్యడం అమ్మడం నా వ్యాపారం. టైనా నా ఎసోసియేట్. మాకో అందమైన మగాడు కావాలి. అందుకు నిన్ను సెలక్ట్ చేసాం. పది నిముషాల వ్యవధి ఉన్న పాట్స్ తీస్తాం. ఫిల్మ్‌కు పాతిక వేలు యిస్తాను. ఎక్కడో యిరుకైన గదుల్లో స్త్రీ పురు

షులు భయం భయంగా కలుసుకునే ఫిల్ములు యిప్పుడు ఎవరికీ అక్కర్లేదు. సెక్స్‌వుందన్న మాటేగాని. అందులో ఆర్ట్ కూడా ఉండాలి. ఓ నెగిటివ్ యిస్తే, లక్ష రూపాయలు యిస్తాడు డీలరు..యిదీ సంగతి..నువ్వేమంటావ్?'' అంది క్లారా.

ఫ్రేంక్ వెంటనే జవాబివ్వలేకపోయాడు. ఆలోచించసాగాడు.

తను యెక్కడ మునిగి యెక్కడ తేలాడు? ఇండియన్ సబ్ మెరైన్‌ని బ్లాస్ట్ చెయ్యడానికొచ్చి, బ్లూ ఫిల్మ్ ప్రొడక్షన్‌లో దిగాడేమిటి?

ఈ ఫిల్మ్‌లో పాల్గొంటే, తనకేమైనా ప్రమాదం ఉందా? ఉంటే అది యెటువంటిది? ఇందుకు ఒప్పుకుంటే ట్రిబుల్ ఆర్ ఆగ్రహిస్తుందా?

వీళ్ళు బ్లూ ఫిల్మ్ బిజినెస్‌లో ఉన్నారు కాబట్టి, వీళ్ళకి లోకల్‌గా చాలా పలుకుబడి ఉండి ఉంటుంది. తను వీళ్ళతో కోపరేట్ చేస్తే, ఆ పలుకుబడిని తన పథకాన్ని అమలుజరిపేందుకు వినియోగించుకోవచ్చు.

గొంతు సవరించుకుంటూ "మీరెవరో పెద్ద కుటుంబాలకు చెందిన డీసెంట్ గర్ల్స్ అనుకున్నాను...మీరు బ్లూ ఫిల్మ్ ప్రొడక్షన్స్ వాళ్ళని చిన్న అనుమానంకూడా కలగలేదు'' అన్నాడు.

"అది అంతే! ఈ రోజుల్లో ఎవరెవరో చెప్పడం కష్టం. ఇంతకూ నీ అభిప్రాయం వెంటనే చెప్పక్కర్లేదు.. తెల్లారేవరకు టైముంది...నీ యిష్టం'' అంది క్లారా.

"ఫ్రేంక్‌కి మన వ్యవహారం సుతరామూ యిష్టం లేనట్టుంది'' చాలాసేపటి తర్వాత మాట్లాడింది హెలెనా.

ఆమెవైపు చూసాడు ప్రేంకీ. స్కిన్ టైట్ రౌండ్ నెక్ స్లీవ్‌లెస్ బనియన్ వేసుకుంది. దాన్ని మినీ స్కర్ట్‌లో టక్ చేసింది. యింకేమీ వేసుకోలేదేమో లేసుల కాళీల్లోంచి, గుండ్రని పచ్చని వక్షాలు, వాటిమధ్య నల్లని మొనలచుట్టూ ఉన్న చక్రాలతో సహా, దోబూచు లాడుతున్నాయి. క్లారాకూడా యించుమించు అలాంటి దేవతా వస్త్రాల్లోనే వుంది.

అటు డబ్బు, యిటు సెక్స్ ఏదో ఒకటి—లేదా రెండూ అర్పించి తనని బ్లూఫిల్మ్ వ్యాపారంలోకి సెడ్యూస్ చెయ్యడానికే తనని అలా లాక్కొచ్చారన్నది గ్రహించాడు. వాళ్ళ ఉద్దేశాలు ప్రమాదరహితం కాబట్టి, తను నిగ్రహం చూపడం అనవసరం, అర్థరహితం అనుకున్నాడు.

ప్రేంకీ గుండె అతని గొంతుకలో కొట్లాడింది. అలా అతడి మనసుమీద అదుపు తొలగ్గానే—

"ఓకే!...అయితే, నాకో సాయం చేసిపెట్టాలిమీరు" అన్నాడు చిట్టచివరికి.

"అలాగే! యేమిటది?" అంది క్లారా, కుతూహలంగా.

"తరువాత చెప్తాను...మీ శక్తికి మించిన సాయమేమీ కాదు...అయినా యిప్పుడు మనం ముగ్గురం ఒకటి మునిగినా తేలినా" అన్నాడు ప్రేంకీ అభిమానంగా.

"థేంక్యూ! లెటజ్ సెలిబ్రేటిట్" అంది ఆనందంగా క్లారా. క్షణం ఆలస్యం చెయ్యకుండా టైనా గ్లాసులు నింపింది విస్కీతో.

6

మర్నాడు ఉదయం తొమ్మిది గంటలవుతుండగా షూటింగ్ కార్యక్రమం మొదలయింది.

అసలు రూపాలు తెలియకుండా వుండేందుకు కావాల్సినంతమట్టుకు మేకప్ చేసుకొన్నారు.

మానవుడి లైంగిక వాంఛలు విభిన్నం, విచిత్రం. ఇండియాలో పోర్నో ఫిల్మ్సు చూసేవాళ్ళు ముఖ్యంగా మగవాళ్ళే, వాళ్ళ క్రేవింగ్స్ దృష్టిలో పెట్టుకుని తియ్యబడాలి బ్లూ ఫిల్మ్స్.

ఆ సంగతి దృష్టిలో పెట్టుకుని మొదట ఫ్రేంకీ, క్లారాతో యేక్ట్ చేసాడు. సన్నగా, షార్ట్ ఫీచర్స్‌తో ఉండే ఆడవాళ్ళని యిష్టపడే మగాళ్ళకు, ఆ ఫిల్మ్ పాలకోవలా వుంటుంది.

ఆ తరువాత లైనాతో నటించాడు. బలిష్ఠమైన అవయవాలు, గుండ్రని ఫీచర్స్‌గల స్త్రీని జపించే పురుషులకు ఆ ఫిల్మ్ చక్కని అనుభూతి.

షూటింగ్ పూర్తయి, పేకింగ్ కానిచ్చి, తిరుగు ప్రయాణం మొదలుపెట్టేసరికి, సాయంకాలం అయిదయింది. రాత్రి ఎనిమిది కావస్తుండగా వాస్కో చేరుకున్నారు ముగ్గురూ.

ఫ్రేంకీని అతడింటివద్ద వదిలిపెట్టి బయలుదేరుతూ "ఇదిగో యిది నా పేమెంటు" అంది క్లారా, అతడి చేతిలో ఓ నోట్ల కట్టల పేకెట్టు పెట్టి.

పేకెట్టు అందుకుని, చేతిలో వుంచుకుని, ఆలోచించడం మొదలుపెట్టాడు ఫ్రేంకీ.

రేపు మోటరు బోటు అద్దెకు గాని అమ్మకానికిగాని తీసుకోవాలంటే యీ డబ్బు పనికొస్తుంది. అయితే మోటరు బోటు కొనే వ్యవహారం మూడో వ్యక్తిద్వారా చేయించడం చాలా శ్రేయస్కరం. అటువంటప్పుడు,

లాభ నష్టాల మాటకేంగాని, డబ్బుకు బదులుగా క్లారాని బోటు కొనియిమ్మంటేనే భేషుగ్గా ఉంటుంది.

"నాకీ డబ్బు దేనికి క్లారా. కావాలంటే తిరిగి నేనే ఇవ్వగలను. నాకో మోటారు అద్దెకు గాని, అమ్మకానికి గాని యీ డబ్బుతో తెచ్చిపెట్టు" అన్నాడు ఫ్రేంకీ డబ్బు తిరిగి ఆమె చేతిలో పెడ్తూ.

"కిపిట్!...ఏం సాయంకావాలన్నా చేస్తానన్నాగా.. అంతా యిచ్చేయకు...సగం చాలేమో" అంది క్లారా.

"నాకు డబ్బు వద్దు. నేను చేసిన సాయానికి ప్రతిఫలంగా నేను కోరిన సాయం చేసిపెట్టు...బోటు నీ పేర్న వుండనీ...అంతే!" అన్నాడు ఫ్రేంకీ.

"యేమిటి సంగతి? యేదన్నా స్మగ్లింగ్ వ్యవహారమా? నాకు కొంతమందిని తెలుసు...నీకేం యిబ్బంది లేకుండా చూడగల్ను" నవ్వి అంది క్లారా.

"నో! నో! స్మగ్లింగ్ కోసం కాదు. స్మగ్లర్స్‌ని పట్టుకోవడానికి."

"మీ డిపార్టుమెంటు బోట్సు ఉన్నాయిగా."

"అవి పగలు వాడుకోవడానికే. తప్పితే, స్పెషల్ ఆపరేషన్సు కోసం."

"మరీ అంత సిన్సియారిటీ పనికిరాదు...వాళ్లూ బ్రతకాలి...నువ్వూ బ్రతకాలి అన్నట్టుగా ఉండాలి."

తను అబద్ధాలు చెప్తున్నట్టుగా బయట పెట్టేసుకుంటున్నట్టు చప్పున అర్థమైంది ఫ్రేంకీకి.

"అదికాదు క్లారా. స్మగ్లింగ్ చేసే వ్యాపారంమీద మాకో పెర్సంటేజ్ వుంది. కొందరు వెధవలు, మాకు కూడా టోపీ వేసి, చిన్న మొత్తాలు చెల్లించి చేతులు దులి

వేసుకుంటున్నారు. వాళ్ళనో పట్టుబట్టాలి... దీనికి డిపార్టు మెంటు మద్దతు ఉందనుకో... కాని డిపార్టుమెంట్ బోట్సు యిందుకు వాడడం మంచిదికాదు... యే సి.బి.ఐ వాళ్ళో యాంటీ కరెప్షన్ వాళ్ళో చెక్ చేస్తే, ఇదంతా నా సొంత వ్యవహారంలా ఉండాలిగాని, తతిమ్మా వాళ్ళు చిక్కుకోకూడదు'' చెప్పాడు ఫ్రేంకీ.

''వెరీగుడ్ అలాగుండాలి... అలా ప్లెయిన్‌గా చెప్తే నీ అవసరాలేమిటో తెలుసుకుని నీకు కావాల్సినవిధంగా యేర్పాట్లు చెయ్యడానికి వీలుంటుంది... ఓకే'' అంటూ వెళ్ళిపోయింది క్లారా. రైనా ఆమెను అనుసరించింది.

7

మోటారు బోటు యేర్పాటు చెయ్యడానికి సుమారుగా వారంరోజులు పట్టింది క్లారాకి.

''నీ బోటు రడీ!... నువ్వు కోరినట్టుగానే బోటు నా పేరన ఉంది. బోటుని చేపలు పట్టడానికి, షికారుకి మాత్రం ఉపయోగించాలి. చట్ట విరుద్ధమైన లేదా యేలాంటి నిషేధ వస్తువులు తేవడానికిగాని, నిషేధ కార్యక్రమాల్ని కొనసాగించడానికిగాని దాన్ని వినియోగించరాదు. ఉపయోగించినచో, చట్టప్రకారం శిక్ష విధించబడును'' అంటూ గడగడా చెప్పేసింది క్లారా, ఓ రోజు ఫ్రేంకీ యింటికి వచ్చి.

బోటు ట్రాన్స్‌ఫర్ పేపర్స్‌లో యేముందో, అదే క్లారా ఓ ముక్క కూడా వదిలిపెట్టకుండా అప్పజెప్పిందని ఫ్రేంకీకి తెలుసు. నవ్వి ''థేంక్స్ ఫర్ ది హెల్ప్'' అన్నాడు.

''నో మెన్షన్... కాని నాదో రిక్వెస్ట్.''

"ఏమిటో అది?"

"మీ ఆపరేషన్స్ ఎలా వుంటాయో చూడాలని యింట్రస్ట్. కాని నీకేమాత్రం అభ్యంతరంవున్నా వద్ద నేయ్ నేను రాను."

"అదేంలేదు...నువ్వు రావచ్చు...కాని నేనేం చేసినా ఒక్కముక్క బయటికి యెవ్వరికీ చెప్పకూడదు."

"అలాగే ప్రామిస్!" అంది ఫ్రేంకీ చేతిలో చెయ్యి వేసి.

"అయితే, యివాళ రాత్రివుంది మనబోటు షికారు... వస్తావా?"

"వస్తాను. ఎన్ని గంటలకు?"

"రాత్రి పదిదాటాక యిక్కడికి రా పన్నెండు అయ్యే సరికి మనం మిడ్ సీలో వుండాలి."

"ఓకే...ఫిక్స్డ్" అని వెళ్ళిపోయింది క్లారా.

క్లారా వెళ్ళిపోయేక, రాత్రిట్రిప్పుకు కావాల్సిన యేర్పాట్లు చేసేడు ఫ్రేంకీ. ఒక పోలిథీన్ కవరులో బిర్యానీ, ఓ ఫ్లాస్కునిండా నల్లని స్ట్రాంగ్ టీ, రెండు బిస్కట్ పాకట్లు, ఒక స్పెన్సర్ బ్రెడ్, ఒక బాస్కెట్ వుంచాడు. ఆ తరువాత రెండు పెగ్గుల ఓల్డుమాంక్ రమ్ కొట్టి, రాత్రిభోజనం కానిచ్చాడు.

అప్పటికి రాత్రి తొమ్మిదిన్నర అయింది. వరండాలో రాకింగ్ ఛెయిర్ వేసుక్కూచుని మెల్లగా ఊగుతుంటే మిగతా అరగంట ఎలా గడిచిపోయిందో గుర్తేలేదు అత డికి. క్లారా వచ్చి ఎదురుగా నిలబడి "రడీయా?" అని అడిగేసరికి ఈలోకంలోకి వచ్చిపడి, వాచీ చూచు కున్నాడు. సరిగ్గా పదీపది అయింది.

చప్పున లేచి, అయిదు నిముషాల్లో డ్రస్ మార్చుకుని వచ్చాడు. మరో అయిదు నిముషాల్లో యిద్దరూ బయలు దేరారు.

ఆకాశంలో శుక్లపక్షపు అష్టమి చంద్రుడున్నాడు. పసుపు కలిసిన చిక్కని పాలు ఒలికినట్టుగా వుంది వెన్నెల.

ఫ్రేంకీ యింటికి రెండుఫర్లాంగుల దూరంలో వుంది సముద్రతీరం.

పది నిముషాల్లో సముద్రపొడ్డుకు చేరుకున్నారు.

మూడొంతులు యిసుకలోనూ, ఒకవంతు నీటిలోనూ తడుస్తూ తీరానున్న ఒక కొబ్బరి చెట్టుకు నైలాన్ మోకుతో కట్టబడివుంది మోటారుబోటు. సగంవరకూ నీలాకాశపు రంగూ, ఆ మీదట తెలుపురంగూ పెయింట్ చెయ్యబడి నీటుగావుంది బోటు. దానిమీద తెలుపుమీద ముదురు నీలంరంగులో 'జలరాణి' అన్న పేరు విడి అక్షరాలు సుందరంగా రాయబడివున్నాయి.

అలాంటి బోట్లను నడపడంలో ముందే సరియైన ట్రెయినింగ్ యివ్వబడివుందేమో, దాన్ని చూస్తూనే, తనో చక్కని బోటు సంపాయించాడనుకున్నాడు ఫ్రేంకీ.

మోకు ముడివిప్పి, బోటుని యిద్దరూ నీళ్ళలోకి తీసుకెళ్ళారు. గుండెలబంటి నీళ్ళల్లోకి వెళ్ళాక, ముందుగా క్లారాని యెక్కించాడు బోటులోకి. ఆ మీదట తను చెంగున యెగిరి కూచుని మోటారు స్టార్ట్ చేశాడు.

ఫ్రేంకీ బోటు ఎక్కడికి వెళ్తోందో, ఎందుకు వెళ్తోందో ఎవరికీ అనుమానలేశంకూడా కలగడానికి అవకాశం లేదు. కారణం? ఆ వేళల్లో బెస్తవాళ్ళబోటు సముద్రం

లోకి బయలుదేరి వెళ్ళి, చేపలు పట్టడం అతి మామ్మూలు విషయం. అందుకే దూరంగా చిన్న ఎరుపు, ఆకుపచ్చ దీపాలు వెలిగించుకుంటూ, చాలాబోట్లు సముద్రం దిక్కుగా పోతూ అవుపిస్తున్నాయి.

ఆకాశంలో ఒక్క మబ్బుకూడా లేదు. చంద్రుడు, చుక్కలు, కడిగిన వెండినగల్లా తళతళలాడుతూ అవుపిస్తున్నాయి. చిన్నగా చలికూడా మొదలుపెట్టింది.

అప్పటికిబోటు చాలాదూరం వచ్చింది సముద్రంలోకి. సుమారుగా నాలుగైదు మైళ్ళు వచ్చిందేమో...

"ఓ మైగాడ్!" అంటూ అరిచాడు పట్టలేని ఆనందంతో.

"ఏమైంది ఫ్రేంకీ?" ఆత్రంగా అడిగింది క్లారా.

అప్పుడర్థమైంది ఫ్రేంకీకి, తనను తాను బయటపెట్టేసుకున్నట్టు. కాని, తన మాటలకు ముసుగు తగిలించి వేరే అర్థం కలిగించి, క్లారా అనుమానాన్ని అక్కడితోనే అంతం చెయ్యదల్చుకున్నాడు.

"నథింగ్! అటు చూడు ... వాటె బ్యూటిఫుల్ సైట్" అన్నాడు వేలితో చూపి.

ఒక ఫర్లాంగు దూరంలో లయాన్వితంగా నీళ్ళని చీలుస్తూ, శోభనపు పెళ్ళికూతురులా, మాస్టుమీద, డెక్ మీద లెక్కలేనన్ని రంగురంగుల దీపాలతో, హుందాగా అందంగా వస్తోంది సబ్ మెరైన్ మదర్ షిప్ ఐ. ఎన్. ఎస్. అంబా. దానికి కాస్త దూరంలో దాని వెనుకగా, నిశ్శబ్దంగా, ఏలాంటి సందడీలేకుండా, నీటిలో తేలుతూ కదులుతున్న తిమింగలపు పిల్లలా వస్తోంది జలాంతర్గామి కల్వారి.

"వాటీస్ సోక్రేట్?" అంది క్లారా పెదవి విరిచి.

"ఏమో మరి...యీ వెన్నెల్లో, యీ చల్లనిగాలిలో, నువ్వు ప్రక్కనుండగా చూస్తుంటే, తెల్లని నురగల్లాంటి రెక్కలున్న దేవతాపక్షిలా వుంది ఆ షిప్" అంటూ కవిత్వం ఒలకబోసాడు ఫ్రేంకీ, లోలోన త్వరలోనే, తన పథకం నెరవేర్చుకోడానికి అవకాశం వచ్చినందుకు సంతోషిస్తూ.

అంబాషిడ్నీ, దాని వెనుకనున్న సబ్ మెరైన్ కల్వారీని దాటి ముందుకు రెండుమూడు ఫర్లాంగుల దూరం తన బోటుని పోనిచ్చి "ఇవాల్టికి మనగ స్త్రీ చాలు వెళ్ళిపోదాం యింటికి యేం?" అన్నాడు ఫ్రేంకీ, బోటును వెనక్కి త్రిప్పి.

"నీ యిష్టం" అంతకుమించి మాట్లాడదామనిపించ లేనట్టుందామెకు.

వెనక్కివచ్చి, మళ్ళా అంబాషిడ్ చుట్టూ త్రిప్పాడు తన బోటుని ఫ్రేంకీ.

"ఆ ఓడతో ప్రేమలో పడినట్టున్నావ్?" అంది క్లారా గలగల నవ్వి.

"ప్రేమా?...ఓ కావ్యమే రాసి గానం చెయ్యాలని వుంది" అన్నాడు ఫ్రేంకీ.

తర్వాత తన బోటుని ఒడ్డుదిక్కుగా స్పీడుగా పరుగెత్తించాడు ఫ్రేంకీ.

8

హోటల్ లాపాజ్. వాస్కోనగరం నడిబొడ్డులో వున్న ఆరంతస్తుల ఆధునిక భవనం.

రాత్రి పన్నెండు దాటింది. ఆరో అంతస్తులో ఓపెన్ ఎయిర్లో ఓ కేబెరా సాగుతోంది.

మెడు దగ్గర మిస్ జీనా గొంతు చించుకుంటూంటే టోనీ రోడ్రిగ్స్ బాండ్ ని అద్భుతంగా డైరెక్టు చేస్తున్నాడు.

జీనా పాటకీ, టోనీ బేండుకీ అనుగుణంగా స్పాట్ లైటు వెలుగులో టేబిల్సు మధ్య తిరుగుతూ రకరకాల సొగసులు పోతోంది మిస్ వెస్లీ.

మిస్ వెస్లీ చాలా అందంగా ఆధునికంగా వుంది. అంటే సన్నని నడుం, పైన ఏపుగా ఎదిగిన స్తనాలు, దిగువున బలిష్టంగా తయారయిన తొడకండరాలు, వాటిపైన కాస్త మేరమాత్రం ఆచ్ఛాదనం వుంది. అదికూడా తీసేస్తానంటూ ఊరిస్తోంది ఆమె. ఎప్పుడు తీసేస్తుందో చూద్దామని సిద్ధంగా, తయారుగా ఆత్రంగా వున్నారు టేబిల్సు దగ్గరవున్న ఖరీదైన మనుషులు.

కమాండర్ చంద్రజిత్ కు అది నాలుగో పెగ్ విస్కీ. వెస్లీ ఆట, జీనా పాట, టోనీ సంగీతం, విస్కీ మత్తు వీటిలో యేది ముందు అతని తలకెక్కిందో తెలీటంలేదుగాని, అన్ని మత్తులూ తనకి సమపాళంగా ఎక్కినట్టుగా అని పిస్తోంది అతనికి.

వెస్లీ ఆట చూడ్డానికి చంద్రజిత్ అదే హోటలుకు రావడం అది నాలుగోసారి.

"కమాండర్!"

చంద్రజిత్ పిలుపువచ్చిన దిక్కుకు చూసాడు. తన లాగే ఫుల్ సూటులో దర్జాగా ఖరీదుగా వున్నాడు ఆ వ్యక్తి. ఆ హోటలు రేట్లుబట్టి, అతడు ఏదైనా కంపెనీకి కనీసం డైరెక్టరు అయివుంటాడనుకున్నాడు చంద్రజిత్.

అయినా నిర్లక్ష్యంగా "హూ ఆర్ యూ?" అన్నాడు.

"నేను ఫ్రేంకీ పెరైరాని. కస్టమ్స్ ఆఫీసరుని" అంటూ చెయ్యి చాచాడు ఆ వ్యక్తి.

ఆశించని పరిచయం! ఎప్పుడు ఏం అవసరమొస్తుందో యీ కస్టమ్స్ వాళ్ళతో స్నేహం కలుపుకోవడమే వుత్తమం.

"గ్లేడ్ టు సీ యూ" అంటూ చెయ్యి చాపాడు చంద్రజిత్. చంద్రజిత్ చెయ్యి అందుకుని ఆప్యాయంగా నొక్కాడు ఫ్రేంకీ.

"ఇందాకట్నించి గమనిస్తున్నాను. వెస్లీ మీకు అంత బాగా నచ్చిందా? అంత వేడెక్కిపోతున్నారేమిటి?" అన్నాడు చంద్రజిత్ చెవిలో ఫ్రేంకీ.

నిజానికి, వెస్లీని చూసి చంద్రజిత్ ఆవేశం చెందడం, గత నాలుగురోజులుగా గమనిస్తున్నాడు ఫ్రేంకీ.

తనకు తగిన అభిరుచులున్నవాడే ఫ్రేంకీ కూడా అని చంద్రజిత్ గమనించాడు. పైగా విస్కీ మత్తు అతని నాలికను సడలించింది బాగా.

"ఏం స్తనాలు! యేం తొడలు! అయినా దూదిపింజ లాగా ఎగురుతోంది గాలిలోకి. ప్రక్కలో అయితే యింకెంత బాగా ఎగురుతుందో అని అనుకున్నాను" చెప్పాడు చంద్రజిత్, వెస్లీమీద తనలో రేగిన కసిని మాటల్లోకి మార్చి.

సన్నగా నవ్వాడు ఫ్రేంకీ.

"మీరు కావాలంటే, ఆమెను యేర్పాటు చెయ్యగలను. మేనేజ్‌మెంట్‌తో ఒక్కమాట... కాని?" ఆగాడు ఫ్రేంకీ, సంగీతం జోరు హెచ్చుకావడంతో.

కేబెరా ముగింపుకు వచ్చేసింది. ఒంటిమీదున్న ఆ

కాస్త అచ్ఛాదన లాగిపారేసింది వెస్లీ. జనం ఆవేశంతో చప్పట్లు కొట్టారు.

లైట్లు వెలిగాయి. వెస్లీ అదృశ్యమైపోయింది.

"కాని?" అన్నాడు చంద్రజిత్, ఫ్రేంకీవైపు తిరిగి. సంభాషణ కొనసాగించమన్నట్టుగా.

"ప్రక్కలో తడిగుడ్డ" చెప్పాడు ఫ్రేంకీ.

"అంటే?"

"అది సుఖం యివ్వలేదు."

"అంటే, మీరు చాలా రకాలు రుచిమాచినట్టుగా వున్నారు" చంద్రజిత్ కొంటెగా నవ్వి అన్నాడు.

"సరేగాని రేపు నా విల్లాకి రావడానికి మీకేమన్నా అభ్యంతరమా?"

అది తనకు ఆహ్వానమని, ఆ ఆహ్వానంలో తనకు ఓ రంజయిన అమ్మాయిని పరిచయం చేసే హింట్ ఉందని గ్రహించాడు చంద్రజిత్.

"దెన్, ఎక్కడ? ఎలాగ? ఎన్నిగంటలకు కలిసేది?" అన్నాడు చంద్రజిత్ టక్కునలేచి.

అన్ని వివరాలూ చెప్పి,'గుడ్ నైట్' అని వెళ్ళిపోయేడు ఫ్రేంకీ.

9

ఆ మర్నాడు సాయంకాలం ఆరుదాటాక, కమాండర్ చంద్రజిత్‌ని యింటికి మోసుకుపోయింది ఫ్రేంకీ మెర్సిడిస్ కారు.

"వెల్‌కమ్ టూ యూ సర్" అంటూ బెల్ ఫ్రాక్స్‌లోవున్న యిద్దరు బత్తాయిల్లాంటి అమ్మాయిలు ఎదురొచ్చి చంద్రజిత్‌ని ఆహ్వానించేసరికి, ముందు కైనా